నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

JOGULAMBA GADWALA

పేజీలు : 12
PAGES

- నడిగడ్డలో పెరుగుతున్న సాగు
- ఇంత సాగు చూడలేదంటున్న రైతులు
- వలసల ఆనవాయితీకి చెక్
- కాల్వలకు కదులుతున్న కృష్ణమ్మ



గువ్వలదిన్నె చెరువు కింద కళకళలాడుతున్న వరి పంటలు

IV

# కోనసీమను తలపించేలా..

పక్కనే కృష్ణమ్మ పరుగులు పెడుతున్నా.. పంట పొలాలకు సాగునీరు రావడంలేదని రైతులు బాధపడని రోజులేదు. తెలంగాణ ఏర్పడ్డాక నడిగడ్డలో పంటపొలాలు కోనసీమను తలపిస్తున్నాయి. 20 ఏండ్లుగా యాసంగి, వానకాలంలో ఇంత మొత్తంలో వరిసాగు చూడలేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బీడుగా ఉన్న పొలాలు సైతం సాగునీరు రాకతో పచ్చని పైర్లతో కళకళ లాడుతున్నాయి. నియోజకవర్గ పంటల పరిస్థితు లను గమనించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ర్యాలంపాడు డ్యాంకు నీటిని వదిలి కాల్వల ద్వారా గ్రామాల చెరువులను నింపి వ్యవసాయంపై భరోసా కల్పించారు.

– కేటీదొడ్డి, అక్టోబర్ 27



ధరూర్: ప్రచారంలో భాగంగా మహిళలతో బొడ్డెమ్మ వేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కాంగ్రెస్ వచ్చేదీలేదు ఆరు గ్యారెంటీలు ఇచ్చేదీలేదు

8

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కేటీదొడ్డి మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

# ఈసారీబీఆ ర్ఎస్ బీఫారం మనకే..

- సీఎంకేసీ ఆర్‌పైపూ ర్తినమ్మకంఉం ది
- బీఆర్ఎస్‌నువీ డే ప్రసక్తేలేదు
- అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

8



అచ్చంపేట సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని వింటున్న ప్రజలు, నాయకులు

గులాబీ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొన్నది. గురువారం అచ్చంపేట, వనపర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. జనం నుంచి అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది. ఎక్కడ చూసినా గులాబీ ప్రభంజనం కనిపించింది. సీఎం కేసీఆర్‌ను చూసేందుకు లక్షలాదిగా కదిలిరాగా.. రెండు సభలు జన ఉప్పెనను తలపించాయి. అనుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో కదంతొక్కారు. జనాదరణ చూస్తే వార్ వన్‌సైడే.. అని గులాబీ దళపతి చెప్పగానే సభా ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది. గులాబీ పార్టీ అభ్యర్థుల్లో గెలుపుపై మరింత విశ్వాసం పెరిగింది. గ్రామాలు, పల్లెలు, పట్టణాలు, తండాలు, గూడెలు నీరాజనం పలుకుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. వివిధ పార్టీల నుంచి వలసలు వస్తుండడంతో పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతున్నది. పార్టీశ్రేణులు సమరోత్సాహానికి సై అంటుండగా.. ప్రతిపక్షాలు మాత్రం కారు స్పీడ్‌ను అందుకోలేక కుదేలవుతున్నాయి.

– వనపర్తి (నమస్తే తెలంగాణ) /అచ్చంపేట, అక్టోబర్ 27

- బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్..
- జనాదరణతో గెలుపు ఖాయమన్న దళపతి

గులాబీ పార్టీ అభ్యర్థులకు రెట్టింపు విశ్వాసం

# సమరోత్సాహం

## మరింత పెరిగిన బీఆర్ఎస్ గ్రాఫ్

- అచ్చంపేట, వనపర్తిలో సీఎం సభలు సక్సెస్
- రెండుచోట్ల ఉవ్వెత్తున ఎగిసిన అభిమానం
- లక్షలాదిగా కదలివచ్చిన జన ప్రవాహం
- కదంతొక్కుతూ రెట్టింపు సంఖ్యలో రాక
- ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న జనం




- ప్రతిపక్షాలు కుదేలు

4